అభిమాన నేత.. ఆనందమాయే నీ రాక



మళ్లీ నువ్వే వస్తావ్: అన్నా మళ్లీ నువ్వే అధికారం లోకి వస్తావ్ అంటూ ప్లకార్డుతో యువతి ఉత్సాహం



ప్రతిపక్షాల దిష్టి పటాపంచలై పోవాలి : సీఎం వైఎస్ జగన్ బస్సు యాత్రలో భాగంగా దిష్టి తీస్తున్న మహిళ



ఆదుకున్న అన్నకు వందనం: ప్రతి సంక్షేమ పథకంలో మహిళలకే ప్రాధాన్యమిచ్చి వెలుగులు నింపిన అన్నకు అక్కచెల్లెమ్మల వందనం



అంబరాన్ని అంటిన అభిమానానికి వందనం: మేమంతా సిద్ధం బస్సు యాత్ర సందర్భంగా తనన చూడటానికి పోటెత్తిన అభిమాన జనానికి అభివాదం చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, బస్సుపై మంత్రి అంబటి రాంబాబు

క్లుప్తంగా

తొండపిలో 'ఫ్యామిలీ డాక్టర్'



తొండపి(ముప్పాళ్ళ): మండలంలోని తొండపి గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం శుక్ర వారం జరిగింది. ఈ కార్యక్రమంలో 263 మం దికి వైద్య సేవలందించినట్లు పీహెచ్‌సీ వైద్యులు పి.రమాదేవి తెలిపారు. 158 మందికి బీపీ, 64 మందికి షుగర్ పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులను అందించామ న్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీహెచ్‌ఏ రవి చంద్ర, మాధవిలత, సుభాన్‌బీ, రవణమ్మ, డీఈఓ రవితేజ, ఎంఎల్‌హెచ్‌పీ సుగుణ, ఏఎన్ ఎంలు, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

చెరువులు నిండేలా చూడాలి



పెదకూరపాడు: తాగునీటికి కోసం విడుదలైన నీటితో క్షేత్రస్థాయిలో సిబ్బందితో సమన్వ యంతో చెరువులను నింపేలా చూడాలని ఎం పీడీఓ మల్లేశ్వరి ఆదేశించారు. స్థానిక మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్, గ్రామ కార్యదర్శులు, ఇంజినీ రింగ్ అసిస్టెంట్లతో శుక్రవారం ఆమె సమా వేశం నిర్వహించారు. నాగార్జున సాగర్ నుంచి రాబోయే మూడు రోజులు పాటు అమరావతి మేజర్ కాలువ పరిధిలో ఉన్న మైనర్ కాల్వ లకు తాగునీటి అవసరాలు నిమిత్తం వచ్చే నీరును చెరువులకు నింపాలని కోరారు. నిర్ల క్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు.


వలంటీర్ల రాజీనామా

సత్తెనపల్లి: టీడీపీ, జనసేన అధినేతల వ్యాఖ్య లకు మనస్తాపం చెందిన వలంటీర్లు రాజీ నామా బాట పడుతున్నారు. మండలంలోని గుడిపూడి గ్రామానికి చెందిన నలుగురు వలం టీర్లు శుక్రవారం ఎంపీడీవో జగదీష్‌కు రాజీ నామా పత్రాలను అందించారు.

ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఎఫ్ఏ విధుల నుంచి తొలగింపు

సత్తెనపల్లి: ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారన్న అభియోగాలపై సత్తెనపల్లి మండలం లక్కరాజు గార్లపాడు గ్రామానికి చెందిన ఎన్ ఆర్‌ఈజీఎస్ ఫీల్డ్ అసిస్టెంట్ జొన్నలగడ్డ వెంక ట్రావును విధుల నుంచి తొలగిస్తూ ఎంపీడీవో జగదీష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు సమాచారాన్ని రిటర్నింగ్ అధికారి వి.మురళి కృష్ణకు తెలియపరచగా ఆయన కలెక్టర్ శివశం కర్ లోతేటి దృష్టికి తీసుకువెళ్లారు.

మునగోడులో ఇంటింటి ప్రచారం



కరపత్రం అందజేస్తున్న నంబూరు వసంతకుమారి

అమరావతి: రాష్ట్రంలో ప్రజలందరూ అన్ని రం గాల్లో అభివృద్ధి సాధించటమే వైఎస్సార్ సీపీ లక్ష్యమని ఆ పార్టీ నాయకురాలు నంబూరు వసంతకుమారి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మునగోడు ఎస్సీ, బీసీ, ఎస్టీ కాలనీ లతో పాటుగా మెయిన్ బజారులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్‌మోహ నరెడ్డి అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకా లతో రాష్ట్ర ప్రజలందరూ ఆర్థికంగా అభివృద్ధి చెందారన్నారు. మరొక్కసారి జగనన్నకు, ఎమ్మెల్యే శంకరరావుకు అండగా నిలిచి ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని అభ్యర్థించారు. ఈ కార్య క్రమంలో గ్రామ సర్పంచ్ బంకా విష్ణు, మున గోడు పీఏసీఎస్ అధ్యక్షుడు పుల్లారెడ్డి, గ్రామ పార్టీ నాయకులు మస్తాన్ షరీఫ్, నర్సిరెడ్డి, సైదారెడ్డి, సలావుద్దీన్, హుస్సేన్ పాల్గొన్నారు.

జనసంద్రంలో జగన్నినాదం

- సత్తెనపల్లిలో మేమంతా సిద్ధం రోడ్ షోకు పోటెత్తిన జనం
- ధూళిపాళ్ల నుంచి సత్తెనపల్లి మీదుగా కంటెపూడి వరకు బస్సు యాత్ర

రాజన్న బిడ్డను చూడాలని వచ్చా..



ముప్పాళ్ళ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి అంటే తమ కుటుంబానికి ఎంతో అభిమానమని, ఆయన బిడ్డ ఇటు వెళ్తున్నాడని తెలిసి చూద్దామని వచ్చామని సత్తెనపల్లి మండలం వెన్నాదేవికి చెందిన రాట్నాల వెంకాయమ్మ అనే వృద్ధురాలు ఎండను సైతం లెక్క చేయకుండా వచ్చారు. కాళ్లు లేకున్నా సరే తోటి వారితో, ఇనుప స్టాండ్ సాయంతో గ్రామ కూడలి వద్దకు వచ్చారు. సీఎం వైఎస్ జగన్ ఆ వృద్ధురాలిని గమనించి, బస్సు ఆపి దగ్గ రకు తీసుకుని మాట్లాడారు. రేషను కార్డులో సాం కేతిక కారణాల వల్ల తనకు పింఛను రావటం లేదని చెప్పగానే.. మళ్లీ మన ప్రభుత్వం రాగానే పింఛను అందేలా చూస్తానని భరోసా ఇవ్వటంతో సంతోషంతో వెనుతిరిగింది.



జగనన్నకు దిష్టి తీసేందుకు ఎదురు చూస్తున్న మహిళలు

మండుటెండను లెక్కచేయకుండా..



సత్తెనపల్లి మండలం కంకణాలపల్లి వద్ద తమిళ నాడుకు చెందిన మహిళలు చంటి బిడ్డలను చంకనె త్తుకొని మండుటెండలో జగనన్నను చూసేందుకు తరలి వచ్చారు. 30 ఏళ్ల క్రితం ఇక్కడకు వచ్చి స్థిరప డ్డామని, వేరే రాష్ట్రం వాళ్లమైనా ప్రభుత్వ పథకాలన్నీ తమకు అందుతున్నాయని వారు ఆనందంగా చెప్పా రు. అడుగో జగన్ మామ అంటూ ఆ చంటిబిడ్డలు చేయి చాస్తుంటే.. ఎంతో ముచ్చటేసింది.

సత్తెనపల్లి: ముఖ్యమంత్రి, వైఎస్సార్ సీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డికి సత్తెనపల్లి ఘన స్వాగతం పలికింది. రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి, సత్తెనపల్లి ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు నేతృత్వంలో పార్టీ శ్రేణులు ముఖ్య మంత్రికి నీరాజనం పలికారు. ఏ నోట విన్నా జై జగన్.. జైజై జగన్ అనే నినాదాలతో హోరెత్తింది. నియోజకవర్గంలోని సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల గ్రామంలోని సీఎం బస ప్రాంతం నుంచి మేమంతా సిద్ధం బస్సు యాత్ర శుక్రవారం ఉదయం ప్రారంభమైంది. ధూళిపాళ్ల నుంచి భాగ్యనగర్ కాలనీ, కంకణాలపల్లి అడ్డరోడ్, ఎన్నాదేవి, పట్టణంలో రోడ్లన్నీ జనంతో నిండిపోయాయి. పట్టణంలో మేమంతా సిద్ధం బస్సు యాత్ర రోడ్ షో విజయ వం తమైంది. సత్తెనపల్లి పట్టణం నుంచి మురళీ నగర్, రామకృష్ణాపురం, నందిగామ అడ్డ రోడ్డు, నలందా కళాశాల, కంటెపూడి మీదుగా తాటికొండ నియోజక వర్గ పరిధిలోని మేడికొండూరు మండలం కొర్రపా డుకు చేరుకుంది.

ప్రజలకు చేతులు జోడిస్తూ అభివాదం..

మేమంతా సిద్ధం బస్సుయాత్ర రోడ్ షోలో బస్సు టాప్‌పై నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి రెండు చేతులు జోడిస్తూ ప్రజలకు అభివాదం చేశారు. బస్సు పైన నరసరావుపేట ఎంపీ అభ్యర్థి డాక్టర్ అనిల్ కుమార్ యాదవ్, రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు అభివాదంతో ముం దుకు సాగారు. మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణా రెడ్డి, మాజీ శాసన సభ్యుడు యర్రం వెంకటేశ్వరరెడ్డి, గుంటూరు మిర్చి యార్డ్ చైర్మన్ నిమ్మ కాయల రాజనా రాయణ, వైఎస్సార్ సీపీ వైద్య విభాగం జిల్లా అధ్య క్షుడు డాక్టర్ గజ్జల నాగభూషణ్ రెడ్డి, జిల్లా గ్రంథా లయ సంస్థ మాజీ చైర్మన్ చిట్టా విజయభాస్కర్ రెడ్డి బస్సులో ఉన్నారు.

24 క్రేన్‌ల ద్వారా గజ మాలలతో సీఎంకు ఘన స్వాగతం

ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సు యాత్ర రోడ్ షోకు శుక్రవారం సత్తెనపల్లి నియోజకవర్గంలో అపూర్వ స్పందన లభించింది. అడుగడుగునా ఆయన పై పూల వర్షం కురిపించారు. వైఎస్సార్ సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి రాంబాబు సత్తెనపల్లిలోని మాచర్లరోడ్‌లో గల చెక్‌పోస్ట్ వద్ద, గుం టూరు రోడ్‌లోని పెద్ద కాలువ వద్ద ప్రత్యేకంగా 24 భారీ క్రేన్లను ఏర్పాటు చేసి వాటి ద్వారా గజమా లలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల నుంచి సత్తెనపల్లి పట్టణం మీదుగా సత్తెనపల్లి మం డలం కంటెపూడి వరకు రోడ్డుకు ఇరువైపులా జనం బారులు తీరి బ్రహ్మరథం పట్టారు.

జగనన్నకు అండగా ఉంటాం : షేక్.అజారుద్దీన్



జగనన్నను చూసేందుకు మండుటెండను సైతం లెక్క చేయకుండా ఎదురు చూస్తున్నా. ఆయనను చూ స్తే చాలు నా కడుపు నిండి పోతుంది. ప్రతి నెలా ఇంటికి వలంటీర్ ద్వారా నాకు దివ్యాంగ పింఛను అందుతోంది. మా లాం టి వారి కోసం జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిగా చేసేందుకు మేమంతా సిద్ధంగా ఉన్నాం.

న్యాయవాదుల సంఘీభావం



సీఎం జగన్‌కు సంఘీభావం తెలుపుతున్న న్యాయవాదులు

సత్తెనపల్లి: మేమంతా సిద్ధం బస్సు యాత్ర రోడ్ షోకు సత్తెనపల్లి నియోజకవర్గంలో వివిధ వర్గాల ప్రజలు సంఘీభావం తెలిపారు. రాష్ట్ర లీగల్ సెల్ సహాయ కార్యదర్శి చిన్నం మణి బాబు, జిల్లా అధ్యక్షుడు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో న్యాయవా దులు తమ సంఘీభా వం తెలిపారు.

సూరీడే చిన్నబోయేలా..



చిరునవ్వుల ఱేడు సీఎం వైఎస్ జగన్ 'మేమంతా సిద్ధం' బస్సు యాత్ర ప్రజల ఆప్యాయం పలకరింపుల మధ్య ముందుకు సాగింది. సత్తెనపల్లి రూరల్ మండలం కంకణాలపల్లి గ్రామం మీదుగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రోడ్ షో జరిగింది. కంకణాలపల్లి అడ్డ రోడ్డు అమ్మ మాలధారణలో ఉన్న లోకేష్ అనే వ్యక్తి జగన న్నపై తన అభిమానాన్ని చాటుకున్నాడు. మధ్యాహ్నం ఎండవేడి తట్టుకోలేనంత ఉన్నా తమ కుమా రుడిని భుజంపై కూర్చోబెట్టుకొని తారు రోడ్డుపై చెప్పులు లేకుండా నిల్చున్నాడు. జగనన్నపై ఉన్న అభిమానం, ఆయనను చూస్తున్నానన్న ఆనందం ముందు ఎండవేడిమికి కాళ్లు కాలినా బాధ అనిపిం చడంలేదని లోకేష్ చెప్పుకొచ్చారు.

– లక్ష్మీపురం, పట్నంబజారు

ఎంతో ఆప్యాయంగా పలకరించారు



వెన్నాదేవి (ముప్పాళ్ళ) : పింఛను అందుతుందా అని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆప్యాయంగా పలక రించారని గుజ్జర్లపూడి ప్రసాద్, విజయమ్మ దంపతులు చెప్పారు. మేమంతా సిద్ధం బస్సు యాత్రలో భాగంగా ముఖ్యమంత్రిని చూసేందుకు పోలియో వ్యాధితో బాధపడుతున్న కుమార్తె గుజ్జర్లపూడి సాగరితో కలిసి ప్రధాన రహదారిపైకి వచ్చారు. వారిని గమనించిన ముఖ్యమంత్రి దగ్గరకు పిలిచి, ఆప్యాయంగా మాట్లాడారు. నెలకు రూ.3 వేల దివ్యాంగ పింఛను అం దుతుందని ప్రసాద్, విజయమ్మ దంపతులు ముఖ్యమంత్రికి వివరించారు.

చంద్రబాబు నిర్ణయంతో రోడ్డున పడ్డ బతుకులు: తమిళనాడు వాసి ప్రవీంద్రన్

తమిళనాడుకు చెందిన సుమారు 600 కుటుంబాలు 1983లో సత్తెనపల్లి మండలం కంకణాలపల్లికి వలస వచ్చాయి. ఇందిరా గాం ధీ హయాంలో శాతవాహన స్పిన్నింగ్ మిల్లులో కార్మికులుగా పనిచేస్తూ ఉపాధి పొందేవారు. అప్పట్లో కాలనీ ఏర్పాటు చేసి ఇళ్లు నిర్మించారు. సరిగ్గా తొమ్మిదేళ్ల తర్వాత చంద్రబాబు పరిపాలనలో ఎన్నో రకాల సమస్యలు సృష్టించి మిల్లును మూసివేయించారు. అప్పట్లో ఆందోళ నలో దిగిన తమను ఆదుకుంటామని హామీ ఇచ్చి గాలికొదిలేశారని తమిళనాడు వాసులు ఆవేదన వ్యక్తం చేశారు. తమ బతుకులు రోడ్డున పడ్డాయని, కూలి చేసుకుంటూ జీవిస్తు న్నామని తెలిపారు. సీఎం వైఎస్ జగన్ సంక్షేమ పథకాలతో తమ జీవితాల్లో వెలుగులు నిం డాయని చెప్పారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

అచ్చంపేట: మరమ్మతుల్లో భాగంగా శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు విద్యుత్‌శాఖ ఏఈ ఎ.పూర్ణచంద్రరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు గమనించి, సహకరిం చాలని కోరారు.

క్రోసూరు: మండలంలో శనివారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలి పివేయనున్నట్లు ఏఈ ఎం.బసవరాజు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సత్తెనపల్లి అబ్బూరు సబ్‌స్టేషన్ పరిధిలో మరమ్మతులు చేస్తున్న దృష్ట్యా క్రోసూరు, అచ్చంపేట మండలాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు తెలిపారు.

పెదకూరపాడు: మండల పరిధిలోని పెదకూరపాడు, 75త్యాళ్లూరు సబ్ స్టేషన్ పరిధిలో ఉన్న 20 గ్రామ పం చాయతీలకు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గం టల వరకు విద్యుత్ సబ్ స్టేషన్లు మరమ్మతులు నిమిత్తం విద్యుత్తు సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ రామకృష్ణ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. విని యోగదారులు సహకరించాలని కోరారు.

ముప్పాళ్ళ: ముప్పాళ్ళ సబ్‌స్టేషన్ పరిధిలో శనివారం 11 కేవీ విద్యుత్ లేన్ల మరమ్మతులు, చెట్ల కొమ్మలు తొలగింపు కార్యక్రమంలో భాగంగా మండలంలోని ముప్పాళ్ళ, చాగంటివారిపాలెం గ్రామాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ ఏఈ పి.రవికిరణ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుం దన్నారు.

సొంత గూటికి వైఎస్సార్ సీపీ కార్యకర్తలు



అమరావతి: ఇటీవల తెలుగుదేశం పార్టీ నాయకుల మాయమాటలు నమ్మి ఆ పార్టీలో చేరిన వైఎ స్సార్ సీపీ కార్యకర్తలు శుక్రవారం ఎమ్మెల్యే నం బూరు శంకరరావు సమక్షం లో సొంతగూటికి చేరారు. చొప్పవరపు అర్జునరావు, ఉయ్యాల గోపి కృష్ణ, మొఘల్ సుభాని, కాశిపోయిన గోపి, నామాల వెంకటపూర్ణచంద్ర, ఉయ్యాల శివ, గోకన కొండలు, వల్లిబోయిన గణేష్, చొప్పవరపు నరసిం హారావు, గోకన శ్రీను తది తరులకు పార్టీ కం డువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.

పట్నంమాలపల్లిలో ఇంటింటి ప్రచారం

శుక్రవారం స్థానిక పట్నంమాలపల్లిలో ఎమ్మెల్యే నం బూరు శంకరరావు శుక్రవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి ఐదేళ్లలో వివిధ పథ కాల ద్వారా పొందిన లబ్ధిని వివరించారు. ఫ్యాను గుర్తుకు ఓటెయ్యాలని కోరారు. మండల పార్టీ అధ్య క్షుడు భవిరిశెట్టి హనుమంతరావు, జెడ్పీటీసీ కరుణ కుమారి, జెడ్పీ కో ఆప్షన్ మెంబరు హమ్మీ, గ్రామ సర్పంచ్ రాజేశ్వరి, పార్టీ నాయకులు నిమ్మా విజయ సాగరబాబు తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్మీడియట్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ

సత్తెనపల్లి: ఇంటర్మీడియట్ పరీక్షా ఫలితాల్లో పట్టణం లోని శ్రీ బాబా గురుదేవ్ జూనియర్ కళాశాల విద్యా ర్థులు ప్రతిభ కనబరిచారు. జూనియర్ ఇంటర్‌లో 76 శాతం, సీనియర్ ఇంటర్‌లో 81 శాతం ఉత్తీర్ణత నమో దైంది. జూనియర్ ఇంటర్ ఎంపీసీ విద్యార్థిని మొగల్ బేగం 464, బైపీసీలో షేక్ సుమియా 427 మార్కులు సాధించారని కళాశాల ప్రిన్సిపల్ పి.శివారెడ్డి శుక్ర వారం తెలిపారు. సీనియర్ ఇంటర్ ఎంపీసీలో 961 మార్కులతో కొత్తపల్లి శిరీష ప్రతిభ చూపింది. విద్యా ర్థులను కళాశాలసెక్రటరీ, కరస్పాండెంట్ మట్టా సుబ్ర హ్మణ్యేశ్వర రావు, అధ్యాపకులు అభినందించారు.

అచ్చంపేటలో..

అచ్చంపేట: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మొదటి సంవత్సరం విద్యార్థులు 60 మందిలో కేవలం 14 మంది మాత్రమే ఉత్తీర్ణులయ్యారు. ద్వితీయ సంవత్సరంలో 26 మందికి 16మంది ఉత్తీర్ణులయ్యారు. వీరిలో అచ్చంపేటకు చెందిన ఎం.చరని 950 మార్కులు సాధించారు. అంబేడ్కర్ ఏపీ సాంఘిక సంక్షేమ గురు కుల కళాశాల నుంచి మొదటి సంవత్సరంలో 29 మం ది విద్యార్థులకు గాను 25 మంది, రెండవ సంవత్సరం లో 29 మంది విద్యార్థులకు 25మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యా లయం నుంచి మొదటి సంవత్సరం 33 మంది విద్యార్థులకు 22మంది, ద్వితీయ సంవత్సరంలో 25 మంది విద్యార్థులకు గాను 24మంది ఉత్తీర్ణుల య్యారు.

సప్లమెంటరీ పరీక్షకు..

ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ఉత్తీర్ణత సాధించని, బెటర్‌మెంట్ విద్యార్థులు ఈ నెల 18 నుంచి 24వ తేదీ లోపు పరీక్ష ఫీజు చెల్లించాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ పద్మజ తెలిపారు. మే 24 నుంచి జూన్ 1వ తేదీ వరకు పరీక్షలు జరుగుతాయని చెప్పారు.

కేజీబీవీలో 93శాతం ఉత్తీర్ణత

ముప్పాళ్ళ: మండలంలోని గోళ్ళపాడు గ్రామంలో ఉన్న కేజీబీవీ పాఠశాల విద్యార్థులు ఇంటర్మీడిట పరీక్ష ఫలితాల్లో 93శాతం ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఝాన్సీ శుక్రవారం తెలిపారు. బైపీ సీలో 29 మంది విద్యార్థినులకు 26 మంది ఉత్తీర్ణులై నట్లు పేర్కొన్నారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థిని వి.పూజిత 896 మార్కులు సాధించిందన్నారు. అలాగే జూనియర్ ఫలితాల్లో 32 మందికి గాను 26 మంది ఉత్తీర్ణులయ్యారని, అత్యధికంగా 413 మార్కులు సా ధించినట్లు తెలిపారు.

ఇంటర్‌లో వివేకానంద సత్తా

పెదకూరపాడు : ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సర పరీక్ష ఫలితాల్లో 75త్యాళ్ళూరు శ్రీ వివేకానంద విద్యా సంస్థల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఎంపీసీ సిని యర్ విభాగంలో, కొమలి 981, రిపిక-961, వెంక టేశ్వరరావు – 949తో మొదటి మూడు స్థానాల్లో నిలి చారు. ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను వివే కానంద విద్యా సంస్థ చైర్మన్ దుర్గాప్రసాద్, ప్రిన్సిపాల్ శ్రీరీష, అధ్యాపకులు వీరబాబులు అభినందించారు.

ఆదర్శ పాఠశాలలో 80శాతం ఉత్తీర్ణత
42: జూనియర్ ఇంటర్ విద్యార్థులు.

క్రోసూరు: స్థానిక ఏపీ మోడల్‌స్కూల్ విద్యార్థులు ఇం టర్మీడిట్ పరీక్ష ఫలితాల్లో 80 శాతం ఉత్తీర్ణత సాధించి నట్లు కళాశాల ప్రిన్సిపల్ మేరీ సుజన్ శుక్రవారం తెలి పారు. ప్రథమ సంవత్సరంలో 82 శాతం ఉత్తీర్ణత సాధించారని, ఎంఈసీలో 459, ఎంపీసీలో 440, సీఈసీ 447, బైపీసీలో 401 మార్కులు అత్యధికంగా సాధించినట్లు చెప్పారు. 400 పైగా మార్కులు సాధిం చిన విద్యార్థులు 15 మంది ఉన్నట్లు వెల్లడించారు. ఇక ద్వితీయ సంవత్సరంలో ఫలితాల్లో 81శాతం ఉత్తీర్ణత సాధించారని, ఎంపీసీలో 967, 958, 948, బైపీసీలో 931 అత్యధిక మార్కులు, 900 పైగా మార్కులు సాధించిన వారు 8 మంది ఉన్నట్లు చెప్పారు.

ఆర్‌వీవీఎస్ విద్యార్థుల ప్రతిభ

అమరావతి: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో ధర ణికోట రాజావాసిరెడ్డి వెంకటాద్రి నాయుడు కళాశాల ధాన్యకటక జేఈఈ, నీట్ అకాడమీ, అమరావతి పల్లోటి జూనియర్ కాలేజీ విద్యార్థులు ప్రతిభ కనబ రిచారు. శుక్రవారం అకాడమీ ప్రిన్సిపల్ పోకల శివప్ర సాద్ మాట్లాడుతూ కళాశాలలో సీనియర్ ఇంటర్ ఎపీ సీలో వి.కుసుమ శ్రావ్య 982, బైపీసీలో బి.అన్నపూర్ణ 915మార్కులు సాధించారన్నారు. జూనియర్ ఇంటర్ ఎంపీసీలో ఎస్కే యాస్మిన్ 466, బైపీసీలో ఎస్కే అఫ్రా పెర్వీనా 416 మార్కులు సాధించినట్లు తెలిపారు. కళా శాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రుల సహాయ సహకారాలతోనే ఈ విజయం సాధ్యమైం దని శివప్రసాద్ తెలిపారు.

- పల్లోటి కళాశాల ప్రిన్సిపల్ పి.కృష్ణమోహన్ మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు ఉత్తమ ఫలి తాలు సాధించారన్నారు. ద్వితీయ సంవత్సరం ఎం పీసీలో విద్యార్థిని పి.రేవతి 976, బైపీసీలో బి.విఘ్నేష్ 929మార్కులు, మొదటి సంవత్సరం ఎంపీసీలో 464 మార్కులు, బైపీసీలో టి.హర్షిణి 429 మార్కులు సాధించారన్నారు. 88శాతం ఉత్తీర్ణత సాధించామని వివరించారు.

అత్యధిక మెజార్టీతో వైఎస్సార్ సీపీ గెలుపు ఖాయం

- ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమార్ యాదవ్
- దొడ్లేరులో ఎమ్మెల్యే శంకరరావు ఎన్నికల ప్రచారం



అభివాదం చేస్తున్న ఎంపీ అభ్యర్థి పి.అనిల్‌కుమా ర్‌యాదవ్, ఎమ్మెల్యే శంకరరావు

దొడ్లేరు(క్రోసూరు): పెదకూరపాడు నియోజకవర్గం లో వచ్చే ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో వైఎస్సార్ సీపీ విజయం సాధించడం ఖాయమని, ప్రజాభి మానం చూస్తుంటే రాష్ట్రంలో 2019 ఎన్నికలు రిపీట్ అవడం గ్యారంటీ అనిపిస్తోందని నర్సరావుపేట ఎంపీ అభ్యర్థి అనిల్ కుమార్‌యాదవ్ అన్నారు. దొడ్లేరులో గురువారం ఎన్నికల ప్రచారంలో భాగం గా ఎమ్మెల్యే నంబూరు శంకరరావుతో కలిసి ఆయన పర్యటించారు. దొడ్లేరులో వైఎస్సార్ సీపీ కార్యాలయాన్ని ఆయన ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి అనిల్ మాట్లాడుతూ జగనన్న పాలనలో మంచి జరిగితేనే తోడుగా ఉండాలని కోరారు. జగ నన్న పాలనలో రాష్ట్ర వ్యాప్తంగా స్కూళ్లు, ఆస్ప త్రులు బాగుపడ్డాయన్నారు. దొడ్లేరులో ముస్లిం సోదరులకు జగనన్న పాలనలో ఎంతో మంచి జరి గిందని చెప్పారు. మముస్లిం సోదరులు ఆలోచించి ఓటు వేయాలని కోరారు. ఎమ్మెల్యే నంబూరు శం కరరావు మాట్లాడుతూ.. పెదకూరపాడులో ఈ సారి భారీ మెజారిటీతో వైఎస్సార్ సీపీ జెండా ఎగ రడం ఖాయమన్నారు. ఐదేళ్లలో కలలో కూడా ఊహించని అభివృద్ధి చేసి చూపించామన్నారు. అభి వృద్ధి జరగలేదంటున్న ప్రతిపక్షాలు 2014 – 19 మధ్యలో ఏం చేశాయో చెప్పగలరా అని ప్రశ్నిం చారు. 2019 నుంచి ఇప్పటివరకు తాము ఏం చేశామో చెప్పే ధైర్యం తమకుందన్నారు. తమను మరోసారి ఆశీర్వదిస్తే... నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి పథంలో నడిపిస్తానన్నారు. ఈ కార్యక్ర మంలో మండల, గ్రామ వైఎస్సార్ సీపీ నాయకులు పాల్గొన్నారు.

విస్తృతంగా వాహన తనిఖీలు

కారెంపూడి: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు కారెంపూడిలో వాహనాల తనిఖీలను ముమ్మరం చేశారు. కారెంపూడి నాగులేరు బ్రిడ్జిపై శుక్రవారం ఎస్ఐ ఎం. రామాంజనేయులు పోలీసు వాహనాలను తనిఖీలు నిర్వహించారు. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘట నలు జరగకుండా పై అధికారుల ఆదేశాల మేరకు వాహనాల తనిఖీ నిర్వహిస్తున్నామని ఎస్ఐ తెలి పారు. అలాగే ఎన్నికల కోడ్ నేపథ్యంలో ఎవరూ ఎన్ని కల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించకూడ దన్నారు. ఎవరైనా ఎన్నికల కోడ్ ఉల్లంఘనకు పాల్ప డుతుంటే అలాంటి వారి సమాచారాన్ని సంబంధిత యాప్‌లో గానీ అధికారులకు గానీ సమాచారం అం దించాలని ఎస్ఐ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.